# ఇది నాటకం కాదు

రచన:-కొత్త శ్రీనివాసరావు

అప్పుడే నాటకంపూర్తయింది వేణు తన హీరో పాత్రకు న్యాయం చేగూర్చాలన్న సంతృప్తితో గ్రీన్ రూమ్‌కు వచ్చాడు. సన్నగా ఈల వేస్తూ ముఖంతుడుచు కొంటున్న వేణుకు, "హలో" అన్న మాట వినిపించింది. మరోలోకంలో వున్న వేణు ఈ పిలుపుకు ఉలిక్కిపడి వెనక్కి తిరిగాడు. వేణుకు "బాపూ" బొమ్మలాటి చక్కని చిన్నది నించుని కనిపించింది. కొద్దిగా తడబడ్డాడు. ఊహించని విధంగా తన ఎదుట ఒక దేవత కనబడేసరికి కొంచెం కంగారు పడినా, మర్యాద కోసం "హలో" అని విష్ చేసాడు వేణు.

"చాలా బాగానటించారు. నాటకం చాలా బాగుంది. కంగ్రాట్యులేషన్స్ మిష్టర్ ......" అని పేరు తెలియనట్టు ఇబ్బందిపడింది. "వేణుగోపాల్" అని పూర్తిచేసాడు వేణు. ఆమె బాధని గమనించి.

"థాంక్యూవెరిమచ్" అన్నది. తర్వాత తన పేరు "మ ం జు ల" అని చెప్పింది.

ఇద్దరూ కారణం లేకుండానె చిరునవ్వులు పండించారు తమ మధ్య.

గ్రీన్ రూంమ్‌లో ఎవరి హడావిడి వారిది. ప్రదర్శించబోయే నాటకానికి కొంత మంది మేకప్ చేసుకుంటున్నారు. నాటకం అయిపోయినవారు రంగు మొహాల్ని కడుక్కొంటున్నారు. ఎవరి హడావిడిలో వారున్నారు. కొంచెం గందరగోళంగానే ఉంది అక్కడి వాతావరణం.

వేణు అం దం గా ఉంటాడు పొడుగ్గా పచ్చని ఛాయలో వుంటాడు. అంతకంటే అతన్లో ఏదో ఆకర్షణ వున్నది.

కళ్ళు ఆర్పకుండ తననే చూస్తున మంజులని మీరేం చదువుకున్నారు? అని అడిగాడు వేణు.

మంజుల "మీరేంచదువుతున్నారు? అని ఎదురు ప్రశ్న వేసింది.

" ఏ మీరేం చదువుకున్నారో చెప్పకూడదా!" నవ్వుతూ అడిగాడు. మంజుల నవ్వింది.

నవ్వుతూనే చెప్పింది పి.యు.సి.

నేను బి.యస్.సి మొదటి సంవత్సరం, గ్రూప్ సి.బి.జడ్. అని చెప్పాడు తను గురించి.

"సరే మీ పనికి ఆటంకం కలిగించినట్టున్నాను. క్షమించండి... మీ నటనను చూసి అభినందించకుండ ఉండలేక పోయాను. మీరు ఉంటారనే ఇలా వచ్చాను. నా స్నేహితురాళ్ళు ఎదురుచూస్తూ వుంటారు వెళ్ళనా? అని సమాధానానికి ఎదురు చూడకుండానే వెళ్ళిపోయింది మంజుల. వేణు ఆమె వెళ్ళిపోయిన వైపే చూస్తు వుండిపోయాడు.

కొంత కాలం గడిచింది. కాలేజీలో వేణు,మంజుల తరచు కలుసుకొనడం తిరుగుతూనే వుంది. కాలేజీ గ్రౌండ్స్‌లోనేయిద్దరూసాయంత్రం వేళల్లో సరదాగా మాట్లాడుకుంటూ కూర్చునేవారు,

ఒకసారి మంజుల, వేణును తన యింటికి తీసుకువెళ్ళి తన తల్లిదండ్రులకు పరిచయం చేసింది. వేణును, మంజుల తల్లిదండ్రులు ఎంతో ఆదరంగా చూసారు. మాటల మధ్యలో వేణు తండ్రి మంజుల తండ్రికి దూరపుబంధువు అని తెలిసింది. ఈ విషయం తెలియడంతో మంజుల తండ్రి ఎంతోవాత్సల్యం చూపుతూ అప్పుడప్పుడూ వచ్చిపోతూండ వలసినదని చెప్పాడు.

మరుసటి సంవత్సరం మంజుల తలిదండ్రులు వేణూ తలిదండ్రులను కలుసుకొని, ఒకరినొకరు సంప్రదించుకొని, వేణు, మంజుల వివాహం జరపడానికి నిశ్చయించుకున్నారు.

కాబోయే వధూవరుల ఆనందానికి హద్దులు లేవు.

"వేణూ! నేనెంత అదృష్టవంతురాలిని. నీవంటి భర్తను పొందగలుగు తున్నందుకు నేనెంతో గర్వ పడుతున్నాను. మన బంధం వేయి జన్మలకయిన విడిపోగూడదని ఆశిస్తున్నాను.

"కాదు. మంజూ! నీవు కాదు. అదృష్టవంతురాలివి. నేనే! అందాల రాశి నా భార్య కావటం నా అదృష్టం".

[తరువాయి 16వ పేజీలో]

[9వ పేజీ తరువాయి]

ఒకనాడు మంజుల "ఏమండీ! ఈరోజు పిక్చర్ కివెళ్దామండీ! "శ్రీనివాస్"లో మంచి పిక్చర్ వచ్చిందట! రోజు మాదిరి గాకుండా, ఆఫీసు నుండి త్వరగా వచ్చేయండి! అన్నది.

చిత్తం! "దేవీగారి ఆజ్ఞ" నీవు నాకిష్టమయిన చిలకాకురంగు చీరె కట్టుకొని చూడగానే ముద్దుపెట్టుకోనేలా కనబడాలి తెలిసిందా అని వేణు అన్నాడు.

అబ్బా! ఎంతాశ! మొదట చెప్పింది చేస్తానుగాని చివరి విషయానికి మాత్రం నే నంగీకరించను అని బుంగమూతి పెట్టుకొని చూస్తున్న మంజులను కౌగిట్లో యిముడ్చుకొని " 5 గంటలకల్లా వస్తాను. రడీగా వుండు "అని చెప్పి స్కూటర్ ఎక్కి వెళ్ళిపోయాడు వేణు.

.........

వేణు 5గంటలకు యింటికివచ్చేటప్పటికి, యిల్లంతా నిశ్శబ్దంగా వుంది. విశేషమేమిటోనని ఆశ్చర్యపోయాడు వేణు. ఒకవేళ తనని ఉడికిద్దామనే ఉద్దేశంలో మంజుల కనబడ లేదనుకున్నాడు. తను మాత్రం బెట్టుతప్పకూడదని ఓ చిన్న దగ్గు దగ్గి కుర్చీలో కూర్చున్నాడు.

ఐదు నిముషాలు గడిచినా ఫలితమేమీ లేకపోయేసరికి యిల్లంతా వెదుకుతూ పడకగదిలోకి వెళ్ళాడు వేణు.

ఎదురు చూస్తుందనుకొన్న మంజుల మంచం మీద పడుకొని ఉంది ఆమెను అస్థితిలో చూసేసరికి వేణుకు గాభరా పుట్టుకొచ్చింది. దగ్గరకు వెళ్ళి ఆమెను చూసాడు. ఎంతసేపటినుండి ఏడుస్తుందోఏమో దిండు సగభాగం తడిసి పోయింది. కళ్ళు ఉబ్బినాయి. తలంతా చెరిగి పోయి ఉంది.

వేణు మంజుల నుదుటన చెమటతో తడిసిపోయి, శరీరానికి అంటుకు పోయిన ముంగురులను సరి చేస్తూ నుదిటిపై చేయివేసి "ఏం! మంజూ! ఎందు కిలా ఉన్నావు?" అని ఆందోళన మిళితమైన స్వరంతో అడిగాడు.

సమాధానం లేకుండానే అతని వైపుత్రిప్పివున్న తలనుమరోవైపు విసురుగా త్రిప్పుకొంది మంజుల.

కారణం ఏమిటో తెలియక సతమతమై పోతున్న వేణు "మంజూ! జ్వరంతగుల్తుందా? డాక్టర్ కు ఫోన్ చెయ్యనా?" అని అడిగాడు.

అప్పటి దాకా అణచికొన్న ఉద్వేగాన్ని ఆపుకోలేక మంజుల నాకేమీ రోగము లేదు. నేనెలా ఉంటే ఎవరికికావాలి? నాకుమనశ్శాంతి కావాలి. దయచేసి మీరు కొంచెం అవతలకి వెళ్ళండి. నాతో మాట్లాడకండి. అని ఉబికివస్తున్న కన్నీళ్ళతో ఆగి ఆగి అన్నది.

తాము గడపిన రోజులలో మంజుల పెడసరిగా సమాధానం చెప్పటం ఇదే మొదటిసారి.

నాకు తెలిసినంతమేర నేనేం తప్పు చేయలేదు. ఒక వేళ్ళ చేసి వుంటే చెప్పు. సరిదిద్దుకుంటాను. అని ఎంతో సౌమ్యంగా అడిగాడు వేణు.

"తప్పు చేయలేదూ! ఆమాట చెప్పటానికి మనస్సెలా ఒప్పింది. మోసాలు చెయ్యడం ఎప్పటినుంచి ప్రారంభించారు?" అని కోపంగా ప్రశ్నించింది మంజుల.

"మోసమా! ఒకర్ని మోసం చెయ్యవలసిన అవసరం నాకేమీ లేదు. నే నెవర్ని మోసంచెయ్య లేదు."

"చెయ్య లేదు. కట్టిపెట్టండి మీనాటకాలు. జీవితాలుతో కూడ నాటకాలు ఆడతారని తెలిసికొన లేకపోయాను."

"అసలు విషయం ఏమిటో సరిగా చెప్పరాదు. అని చిరాకుగా అడిగాడు వేణు.

మంజుల తీక్షణమైన దృష్టితో వేణుని చూచి "రమణ ఎవరు? రమణకు మీకు ఉన్నసంబంధం ఏమిటి?" అని అడిగింది.

"రమణా! రమణెవరూ?"

[తరువాయి 22వ పుటలో]


# దీర్ఘరోగులకు ఉత్తమ వైద్యము

నపుంసకత్వము, శుక్ల నష్టము (హస్త ప్రయోగము, అంగము సన్నగిలి కురచ సంభోగ కాల మందు అసంతృప్తి నిచ్చి) ఒక డోస్ తో ఎన్నడు కనివిని ఎరుగని వీర్య స్తంభనకల్గి హాయినిచ్చును. స్త్రీనికోకు ప్రతి పురుషుడు వాడ తగినది ఉబ్బసము, బోద కాళ్ళు, చెవుడు, కడుపునొప్పి, కుష్టు, బొల్లి, చర్మవ్యాధులు గ్యారంటీ వైద్యము పోస్టుద్వారా కూడ చేయబడును

శ్రీ బాలాజీ వైద్యశాల
డా॥ పి కుమారస్వామి దేవర
ట్రావెలర్సు బంగ్లా రోడ్డు
తెనాలి (ఎ.పి.)

[ 16వ పేజీతరువాయి ]

"అదే నేనూ అడుగుతున్నాను ఆమె ఎవరూ?"

"ఏమో! నాకు తెలియదు."

"తెలియదూ! అబ్బ ఎంత చక్కగా నటిస్తున్నారండి. నాటకాలలోనే అంతచక్కగా నటించగలరనుకొన్నాను. నిజ జీవితంలో కూడ నటించగలరన్నమాట మీ నటనకు ప్రభుత్వం మెచ్చి ఏ బిరుదన్నా ఇచ్చి సత్కరించాల్సింది. అని ఎకసక్కెంగా, ఉడుకు మోతుతనంతో అన్నది మంజుల.

"నాకు తెలియనిదంటే ఏమిటీ గోల?" అని విసుగ్గాఅన్నాడు వేణు

"గోలా! అవున్లెండి. మీకిది గోలగానె తోస్తుంది. ఇవతల నేనెంత బాధ పడుతున్నానో మీరు గ్రహించారా? అది సరేలేగాని మీకు తెలియదూ? రమణెవరో! ప్రియురాలిని అంత తొందరగా మర్చిపోతారన్నమాట ఎంతమంది ఉన్నారేమిటి? అంతగా మర్చిపోటానికి" అని ఎగతాళిగా అన్నది మంజుల.

ఆ మాటల అర్థం తెలియక వేణు అచేతనంగా నిలబడిపోయాడు.

"నాచేతే చెప్పించాలని చూస్తున్నారు గదూ! సరే కానీండి. ఈ ఫొటో చూడండి. చూసైనా ఆమెనుగుర్తు తెచ్చుకోవటానికి ప్రయత్నించండి" అని పరుపు క్రింద నుండి ఫొటో తీసి వేణుకిచ్చింది మంజుల."

ఆ ఫొటో చూసి విషయమంతా గ్రహించాడు వేణు ఆఫొటో తన పెట్టిఅడుగునవుంది. ఏదోపని ఉండి మంజుల తనపెట్టె తెరిచిఉంటుంది. ఈఫొటో ఆమెకంటపడి ఉంటుంది అందుకే గాబోలు ఈ అనుమానన్ని. ఇలా ఆలోచించుకొని పకపక నవ్వసాగేడు.

"ఎందుకిలా నవ్వుతారు? మీకు. రమణకు ఉన్న సంబంధం ఏమిటి?"

"కేవలం స్నేహం మాత్రమే."

"అంతేనా! ఇంకేంలేదూ! లేదని చప్పితే నమ్మేదెవరిక్కడ?"

అయితే ఆఫొటోలో స్నేహ ధర్మంతో పరాయిస్త్రీని కౌగలించు కోవలసిన అవసరం ఏముంది? స్నేహమంటే ఈ కౌగలింత లేనా! అంతేకాక ఆఫొటోలో అడుగున "నన్ను చిరస్థాయిగా (పెళ్ళిజరిగినా) జ్ఞప్తి ఉంచుకుంటావనే ఆశతో" అని ఎందుకు వ్రాసివుంది. పెళ్ళిజరిగితే భార్యఆదరణలో తనని మరచి పోతారేమో ననేగా ఆమె ఉద్దేశ్యం" అని ప్రశ్నలవర్షం కురిపించింది.

దానికి వేణు గట్టిగానవ్వేశాడు ఇంకో సమయంలో అయితే మంజుల అనవ్వును మెచ్చుకునేదేమో గాని, ఇపుడతని మౌనం తెలిసిన తర్వాత ఆనవ్వును అసహ్యించుకుంటున్నది.

"ఏం చెప్పాలా? అని ఆలోచించు కొంటున్నారా? అదంతా నాకనవసరం. నేనడిగే ప్రశ్నలకు జవాబుకావాలి కనీసం మీరికైనా సమధానం చెప్పి నామనస్సుకు శాంతి లభించేలా చేయండి. ఆమె మీకెప్పుడు పరిచయమైంది. మన పెళ్ళికిముందా? తర్వాతా? పెళ్ళికి ముందైతే ఆమెను ప్రేమించి నంకెందుకు పెళ్ళిచేసుకున్నారు? ఆమె నెందుకు మోసం చేసారు? పెళ్ళిజరిగిన తరువాతైతే నన్నెందుకు మోసంచేశారు? చెప్పండి. మీకు నాతో కాపురం చేయటం ఇష్టం లేకపోతే ఆమెతో చేసికోవచ్చు. నాకేమీ అభ్యంతరంలేదు. కాని... కాని ... నాప్రశ్నలకు సమాధానంకావాలి." అని దుఃఖం దిగ మ్రింగుకుంటూ ప్రశ్నించింది వెర్రి మంజుల పిచ్చిఊహలతో.

"సరే మంజులా! నీ ప్రశ్నలకు సమాధానం చెప్తాను. కానీ, నేను పూర్తిచేసేంత వరకునీవు మాట్లాడకూడదు. అలా కుర్చీలో కూర్చో అని చెప్పి వేణు తను కుర్చీలో కుర్చొని సిగరెట్ ముట్టించుకొని ప్రారంభించాడు.

"ఆమె, ఆమె కాదు. అతడు"

"ఏమిటీ!" ఎంతోఆశ్చర్యంగా అడిగింది మంజుల.

"అదిగో మాట్లాడవద్దన్నానా? మాట్లాడితేనే చెప్పను."

దానికి సమాధానంగా కోపంగా తలవూపిన మంజులను చూసి వేణు "మే మిద్దరం సూరయ్యబడినుంచి స్నేహితులం. మా యింటివెనకే వాళ్ళ యిల్లు కూడ. వాళ్ళ నాన్నగారు డాక్టర్. మా నాన్నగారు వాళ్ళ నాన్నగారు స్నేహితులు. ఈకారణంగా మా స్నేహం అభివృద్ధి చెందింది. మా స్నేహాన్ని చూసి మాస్కూల్లో అసూయచెందిన వారుకూడఉన్నారు ఎమిటీ ఉపోద్ఘాతమంతా అనుకుంటున్నావా? అదీ ఇదే ఒకటే. వాడు(రమణ)బాగా చదివేవాడు. మంచి మార్కులు వచ్చేవి. ఇరువురి అభిరుచులు చాలవరకు ఒకటిగానే ఉండేవి. నాటకాలు వెయ్యటమంటే మహాయిష్టం మాయిద్దరికీ ప్రతిసంవత్సరం జరిగే స్కూలు వార్షికోత్సవములో మాలో మేము నాటకాలు ప్రదర్శించే వాళ్ళము. స్కూలు జీవితంలో చివరి సంవత్స

EditedPublished by KASINADHUNI SUBRAHMANYAM at Sultan Bazar,Opp. Dilshad Talkies, Hyderabad. Printed at Udaya printers, Hyderabad

[22వ పుట నుండి]

రంలో ఒక నాటకంలో ప్రదర్శించాము. వాడు ఆడపిల్లలా, చక్కగా, అందంగా ఉండేవాడు. ఆ నాటకంలో స్త్రీ పాత్ర వుంది. ఆ పాత్రని పోషించటానికి వాడు అంగీకరించాడు. అందులో వాడు హీరోయిన్, నేను హీరోను. హీరో హీరోయిన్‌లు ఎన్నో కష్టాలు పడి చివరికి పెళ్ళి చేసుకుంటారు. క్లైమాక్సు సీనులో మేమిద్దరము కౌగలించుకునే సీనుంది. అంతకుముందు మేము ఫొటోగ్రాఫర్‌తో చెప్పటము చేత మమ్మా స్థితిలో ఫొటో తీసాడు. తర్వాత వాడికి మెడిసిన్ సీటు వస్తే వైజాగ్ వెళ్ళాడు. నేనిక్కడే బి.యస్.సి.లో చేరాను. ఇదీ కథ. యింకా ఏమైనా అనుమానాలేమయినా ఉన్నాయా?" అని చెప్పాడు.

వెంటనే మంజుల ఆశ్చర్యం నుండి తేరుకుని వేణుని అనుమానంగా ఈ విషయం నమ్మలేనట్లుగా "అయితే ఆఫొటో అడుగున అలా ఎందుకు వ్రాయల్సివచ్చింది? పెళ్ళికి, స్నేహానికి సంబంధ మేమిటి? ఈ ఒక్క అనుమానం తీర్చండి!" అని అడిగింది.

దానికి వేణు కుర్చీలో సర్దుకు కూర్చొని "సరే ఆవిషయం కూడ చెబుతాను. నేను ప్రేమించి పెళ్ళి చేసుకొంటున్నానని వ్రాస్తే దానికి ఈఫొటో నాచేతికున్న ఉంగరం పెళ్ళికి బహుమతిగా పంపించాడు. అన్నింటికంటె ముఖ్యమైంది ఓ ఉత్తరం కూడా వ్రాసాడు. అది చదివితేనే అనుమానాలన్నీ తీరుతాయ్." అని చెప్పి పెట్టెఅడుగున ఉన్న కవరునుతీసి ఆమెకిచ్చాడు.

మంజుల ఆత్రంగా ఆఉత్తరాన్ని విప్పి చదువ సాగింది. అందులో

డియర్ బ్రదర్,

క్షేమం నీవు క్షేమమే గదూ! నీవుత్తరం చూచినవెంటనే మన జీవిత మధురస్మృతులుతరంగాలుగా గుర్తుకు వచ్చినాహృదయవీణ లిన్ని మీటాయిరా!

"జీవితమను నాటక రంగంలో ఫలించి పుష్పించే మధుర స్వప్నమే స్నేహం! నా జీవితంలో తారసపడిన నిజస్నేహితుడివి నీవొక్కడివేరా! నీ శ్రేయస్సునే నేనుకోరేది ఎందుకంటె ఈ ఉపోద్ఘాతమంతా ని ఉత్తరం గురించేరా!

నివు ప్రేమించి పెళ్ళిచేసికొంటున్నావని దానికి మీ తల్లిదండ్రులు అంగీకరించారని వ్రాశావు చాల సంతోషం

మీ పెళ్ళికి వద్దామనుకొన్నాను నా పరీక్షలు దగ్గరలోనే ఉన్నాయి అందుకని నేను రాలేను నన్ను అర్థం చేసికొన్న నివు యీ తప్పును క్షమిస్తావుగదూ!

మీ జీవితం మూడు పూవులు, ఆరు కాయలుగా వుండాలని భగవంతుని ప్రార్థిస్తూ, ని పెళ్లికి యీ చిన్నకానుకను స్వీకరిస్తావుగదా!

ఇహపోతే ఫొటో సంగతి మనం నాటకంలో కౌగిలిలో ఉన్న ఫొటో (నెగిటివ్‌తో) సహా నేనేతీసికొన్నాను. అది యిపుడు పంపిస్తున్నాను ఆఫొటో పై అలా ఎందుకు వ్రాశానంటె నీ భార్యామణి మధుర కౌగిలలో మన స్నేహకౌగిలిని మరిచిపోతావేమోనని.

నీ వివాహానికి రాలేకపోయినందుకు నన్ను క్షమించు

స్నేహాన్ని అర్థంచేస్కొన్న నీకు
ప్రేమతో
వెంకటరమణ

మంజుల ఆ ఉత్తరాన్ని చదివి తానెంతపొరపాటు పడినదీ గ్రహించి సిగ్గుపడిన హృదయంతో, పశ్చాత్తాపంతో, ఎంతో బాధపడుతూ "ఏమండీ! నన్నుక్షమించండి! అంటూ ఇంకా ఏమీ అనలేకపోయింది

వేణు చిరునవ్వుతో "ఛ! ఏమిటి! మంజూ అలా బాధపడతావ్. మనలో మనకెందుకు క్షమాపణలు ఇదీ నాటకం లాగానే ఉందిసుమా! ... ఆ! ఏమైనా నాటకాలు ఆడే వాళ్లను పెళ్లి చేసికొంటె యిబ్బంధులుకదూ! మంజూ ఎలాగూ మొదటి ఆటసినిమా టైమైపోయింది త్వరగా తయారవు. హోటల్లో భోజనంచేసి రెండో ఆట సినిమాకు వెళదాము... క్విక్... పాపనిద్రపోతుందా ?" అని తొందర చేశాడు.

మంజు దానికి సమాధానం ఏమీ చెప్పలేక "మీరుఎన్ని కబుర్లయినా చెపుతారు" అంటూ లోపల గదిలోకి వెళ్ళింది

గదిలో ఒంటరిగా ఉన్న వేణుకు రమణ జ్ఞాపకం వచ్చాడు. రమణా? ఎంతపని చేశావురా! అనుకుంటూ లోలోన పరిమితి కాని నవ్వు నవ్వుకున్నాడు


## ధాతుపుష్టి

కల్గించి, శీఘ్రస్ఖలనం, మూత్రంలోను నిద్రలోను వీర్యంపోవుటఆపి మంచి ఆనందం కలిగించుటకు మకరధ్వజం కలిసినమాత్రలు —పాలతో సేవించే రాజౌషధము పథ్యంలేదు

10 రోజులక్కు రూ. 12/లు.

పైకం పంపాలి.

## డాక్టర్ రత్నం సన్స్

(ESTD 1904)

మలకపేట బిల్డింగ్సు,
ఆజంపూరా మార్కెట్ వద్ద,
హైదరాబాద్-36 ఆంధ్రప్రదేశ్